FISCHER MEDICAL VENTURES LIMITED
Registered Office Address: Survey No. 480/2 AP Medtech Zone,
Nadupura Village, Pedagantyadu Mandal, Visakhapatnam, 530032
CIN: L86900AP1993PLC118162
Email: enquiry@fischermv.com | Website: www.fischermv.com | Contact 9080966548

August 11, 2026

To

BSE Limited
Corporate Relationship Department
25th Floor, P J Towers
Dalal Street, Fort,
Mumbai – 400 001
BSE Scrip Code: 524743

To

National Stock Exchange of India Ltd. Exchange
Plaza, 5tll floor
Plot No. C/ 1, G Block,
Bandra-Kurla Complex Bandra (E),
Mumbai - 400 051
NSE Symbol: FISCHER

Dear Sir/ Madam,

Sub: Newspaper Advertisement – Special Window for Re-lodgement of Transfer Requests for Physical Shares

Pursuant to Regulation 30 and other applicable provisions of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, we hereby inform that the Company has published a newspaper advertisement regarding Special Window for Re-lodgement of Transfer Requests for Physical Shares, in compliance with SEBI Circular No. HO/38/13/11(2)2026-MIRSD-POD/ I/3750/2026 dated January 30, 2026.

Please find enclosed copies of the said newspaper advertisement published in the English daily "Financial Express" and Telugu daily "Vishalandra" on 11th August 2026, having electronic editions, inter alia informing the shareholders that a Special Window has been opened from February 05, 2026 to February 04, 2027 for re-lodgement of transfer requests of physical shares which were rejected, returned or not attended due to deficiencies in documents, process or otherwise, and advising investors to submit the required documents to the Company's Registrar and Share Transfer Agent.

This is for your information and record.

Thanking You,
Yours Truly,

For **Fischer Medical Ventures Limited**
BALAJI GANDLA
Digitally signed by BALAJI GANDLA
Date: 2026.08.11 10:49:14 +05'30'
Balaji Gandla
Company Secretary and Compliance Officer

FISCHER MEDICAL VENTURES LIMITED

CIN: L86900AP1993PLC118162
Registered Office: No.480/2, Andhra Pradesh Medtech Zone Limited, Nadapura Village, Pedagantyada Mandal, Nadupuru, Visakhapatnam, Andhra Pradesh, 530044
Corporate Office: Level 8, Prestige Palladium Bayan, No. 129-140 Greams Road, Chennai, Tamil Nadu, 600006
E-mail: cs@fischermv.com | Website: www.fischermv.com

SPECIAL WINDOW FOR RE-LODGEMENT OF TRANSFER REQUESTS FOR PHYSICAL SHARES

Pursuant to the SEBI Circular No. HO/38/13/11(2)2026-MIRSD-POD/ I/3750/2026 dated January 30, 2026, all shareholders are hereby informed that a Special Window is open from February 05, 2026 to February 04, 2027, to facilitate re-lodgement of transfer requests of physical shares which were rejected, returned or not attended due to deficiencies in documents, process or otherwise.

Investors are encouraged to take advantage of this opportunity by furnishing the necessary documents to the Company's Registrar and Share Transfer Agent, Adroit Corporate Services Private Limited, at 18-20, Jafferbhoy Industrial Estate, Makwana Road, Marol Naka, Andheri East, Mumbai – 400059, Maharashtra, or by email at **info@adroitcorporate.com**

For Fischer Medical Ventures Limited
Sd/-
Balaji Gandla
Company Secretary and Compliance Officer

Place: Chennai
Date: 11.08.2026

Kuantum Papers Ltd

Regd. Office: Factory Premises, Saila Khurd -144529, Distt. Hoshiarpur, Punjab
E-Mail: kuantumcorp@kuantumpapers.com, Phone: 01884-502737
Website: www.kuantumpapers.com CIN: L21012PB1997PLC035243

NOTICE

Notice is hereby given that the following share certificates (details given as under) have been lodged with the Company by the transferee for transfer of shares as per SEBI Circular i.e. HO/38/13/11(2)2026-MIRSD-POD/ I/3750/2026 dated January 30, 2026 and the registered shareholder(s) is/are not traceable as per the information provided by transferee.

Folio no.	Share Cert. No	Distinctive Numbers		No. of Shares of Rs.10/- each	Seller's Name	Buyer's Name
		From	To			
0004696	3210	852371	853830	1460	Ramlal	Ratanchand Sumerchand Bafna

Any person having a claim in respect of the said share certificate(s) or any person(s) having any objection to the aforementioned Transfer of shares shall write/send his/her objection, in writing, at the above mentioned address or to company's Registrar and Share Transfer Agent (RTA) i.e. MAS SERVICES LIMITED, at T-34, 2nd Floor, Okhla Industrial Area, Phase-II, New Delhi- 110020, Phone: 011-26387281-83, Email: investor@masserv.com within 30 days from the date of publication of this notice. After the expiry of said period, no claim will be entertained and the Company will be free to consider and Transfer the shares on merits and the Company and RTA shall not be responsible for any loss (financial or otherwise) caused to any person(s).

The notice is available on the website of the company.

For Kuantum Papers Limited
Sd/-
Gurinder Makkar
Company Secretary & Compliance Officer

Place: Chandigarh
Dated: 10.08.2026

LEAP
BEYOND LIMITS



EXTRACT OF THE STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE 1ST QUARTER ENDED 30 JUNE, 2026

(₹ in Lakh except Shares & EPS)

Sr. No.	Particulars	3 Months ended, 30th June, 2026	Preceding 3 Months ended 31st March, 2026	Corresponding 3 Months ended in the previous year 30th June, 2025	Year ended on 31st March, 2026
		Unaudited	Audited	Unaudited	Audited
1.	Total income from operations	16,985,67	21,204.53	17,279.00	73,999.11
2.	Net Profit /(Loss) for the period (before Tax, Exceptional and /or Extraordinary Items)	128.65	612.76	447.44	1,482.35
3.	Net Profit /(Loss) for the period before Tax (after Exceptional and/or Extraordinary Items)	113.99	627.47	451.53	1,497.26
4.	Net Profit /(Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary Items)	68.37	529.75	332.73	1,118.94
5.	Total Comprehensive Income for the period {Comprising profit/(Loss) for the period (after tax) and other comprehensive income (after tax)}	68.37	529.75	332.73	1,122.88
6.	Paid up Equity Share Capital (face value of Rs. 10/- each)	1,704.00	1,704.00	1,704.00	1,704.00
7.	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	–	–	–	21,674.49
8.	Earnings Per Equity Share (of Rs. 10/- Each) (Not Annualised) (for Continuing and Discontinued operations) (Basic & Diluted)				
	Basic:	0.40	3.11	1.95	6.59
	Diluted:	0.40	3.11	1.95	6.59

Note:- The above is an extract of the detailed format of Unaudited Financial Results of the Company for the 1st Quarter ended 30th June, 2026, as filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulations, 2015. The full format of the above Quarterly Financial Results are available on the Stock Exchange websites (www.nseindia.com and www.bseindia.com)and on the website of the Company (www.libertyshoes.com)

For and on behalf of
Board of Directors
Anupam Bansal
Whole Time Director /Executive Director
DIN:00137419

Place: New Delhi
Date: Monday, 10th August, 2026

LIBERTY

Registered Office: Liberty Puram, 13th Milestone, G.T. Karnal Road, Kutail, P.O. Bastara, Dist. Karnal - 132114, Haryana
Corporate Office: 19th Floor Magnum Global Park, Tower - 2 Golf Course Extension Road Gurugram-122011, Haryana
E-mail: investorcare@libertyshoes.com, **CIN:** L19201HR1986PLC033185 I www.libertyshoes.com

---

Fusion Finance Limited

CIN: L65100DL1994PLC061287
Registered address: H-1, C Block, Community Centre, Naraina Vihar, New Delhi - 110028
Corporate office: Plot no. 86, Institutional Sector 32, Gurugram, Haryana - 122001
Contact Person: Vikrant Sadana, Company Secretary and Compliance Officer; **Tel.:** +91-124-6910500
E-mail: companysecretary@fusionfin.com; **Website:** www.fusionfin.com

Extract of Unaudited Financial Results for the quarter ended June 30, 2026

(₹ in crore unless otherwise stated)

S. No.	Particulars	Quarter ended			Year ended
		June 30, 2026	March 31, 2026	June 30, 2025	March 31, 2026
		Unaudited	Audited*	Unaudited	Audited
1	Total Income from Operations	458.17	424.02	442.28	1,698.53
2	Net Profit/(loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	62.41	37.41	(92.25)	(62.93)
3	Net Profit/(loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	62.41	37.41	(92.25)	(62.93)
4	Net Profit/(loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	62.41	114.19	(92.25)	13.85
5	Total Comprehensive Income for the period [Comprising Profit/(loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	59.61	117.24	(89.83)	11.60
6	Paid up Equity Share Capital (face value of ₹ 10/- each)	161.56	161.52	131.18	161.52
7	Reserves (excluding Revaluation Reserve)	(19.39)	(83.63)	(196.65)	(83.63)
8	Securities Premium Account	2,378.52	2,378.04	2,008.94	2,378.04
9	Net worth	2,520.69	2,455.93	1,943.47	2,455.93
10	Paid up Debt Capital / Outstanding Debt	5,840.34	5,570.76	5,265.69	5,570.76
11	Outstanding Redeemable Preference Shares	-	-	-	-
12	Debt Equity Ratio	2.32	2.27	2.71	2.27
13	Earnings Per Share (face value of ₹ 10/- each) (not annualised for quarter ended)				
	1. Basic:	3.86	7.06	(7.44)	1.01
	2. Diluted:	3.85	7.06	(7.44)	1.01
14	Total debts to total assets	0.67	0.67	0.71	0.67
15	Net profit/(loss) margin (%)	13.62%	26.55%	(20.70%)	0.80%
16	Capital Redemption Reserve	NA	NA	NA	NA
17	Debenture Redemption Reserve	NA	NA	NA	NA
18	Debt Service Coverage Ratio	NA	NA	NA	NA
19	Interest Service Coverage Ratio	NA	NA	NA	NA

Notes:

1. The above results have been duly reviewed by Audit committee and approved by Board of Directors at their respective meetings held on August 10, 2026 in accordance with requirement of the Regulation 33 and Regulation 52 read with Regulation 63(2) of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 ("SEBI LODR Regulations"). The limited review of financial results for the quarter ended June 30, 2026, have been conducted by the Statutory Auditors of the Company.
2. The above is an extract of the detailed format of quarterly results filed with the Stock Exchanges under Regulation 33 and Regulation 52 read with Regulation 63(2) of the SEBI LODR Regulations 2015. The full format of the quarterly financial results are available on the stock exchange's websites i.e., National Stock Exchange of India Limited (www.nseindia.com) and BSE Limited (www.bseindia.com) and can be accessed on the website of the Company (www.fusionfin.com).
3. For the items referred in Regulation 52 (4) of the SEBI LODR Regulations, 2015 the pertinent disclosures have been made to the Stock Exchanges i.e National Stock Exchange of India Limited - www.nseindia.com, BSE Limited – www.bseindia.com and can be accessed on the Company's website i.e. www.fusionfin.com.
4. Previous periods/year figures have been regrouped / rearranged wherever necessary to conform with current period's classification.

*The figures for the quarter ended March 31, 2026 are the balancing figures between audited figures in respect of the full financial year up to March 31, 2026 and the unaudited published year-to-date figures up to December 31, 2025, being the date at the end of the third quarter of the financial year which were subjected to limited review.

For and on behalf of the Board of Directors of
Fusion Finance Limited
Sd/-
Sanjay Garyali
MD & CEO
DIN: 11046442

Place: Gurugram
Date : August 10, 2026

YATHARTH HOSPITAL & TRAUMA CARE SERVICES LIMITED

Regd. Office : JA 108 DLF Tower A Jasola District Centre South Delhi, Delhi 110025 India
Corporate Office: Sovereign Capital Gate, FC 12, Sector 16A, Noida Sector 16, Gautam Buddha Nagar, Noida, Uttar Pradesh, India, 201301
Website: www.yatharthhospitals.com Email: cs@yatharthhospitals.com CIN : L85110DL2008PLC174706

STATEMENT OF STANDALONE & CONSOLIDATED UNAUDITED FINANCIAL RESULTS FOR THE FIRST QUARTER ENDED JUNE 30, 2026

INR in Millions except Shares and EPS

	Particulars	STANDALONE				CONSOLIDATED			
		Quarter Ended			Year Ended	Quarter Ended			Year Ended
		30.06.2026	31.03.2026	30.06.2025	31.03.2026	30.06.2026	31.03.2026	30.06.2025	31.03.2026
		Unaudited	Audited	Unaudited	Audited	Unaudited	Audited	Unaudited	Audited
1	Revenue from operations	1,763.08	1,638.71	1,307.22	5,918.84	3926.54	3,415.63	2,592.47	12,071.72
2	Profit / (loss) before exceptional items and tax (III-IV)	380.85	310.14	374.69	1,271.84	612.05	519.52	586.88	2,235.60
3	Profit / (loss) before tax	380.85	310.14	374.69	1,271.84	612.05	519.52	586.88	2,235.60
4	Total tax (VI)	99.17	72.58	103.47	317.74	157.82	72.54	166.48	532.55
5	Net Profit/(loss) after tax (V-VI)	281.68	237.56	271.22	954.10	454.23	446.98	420.40	1,703.05
6	Total comprehensive income for the period (VII+VIII) (Comprising Profit (Loss) and Other comprehensive income for the period)	282.38	239.13	270.59	956.74	455.57	451.41	418.57	1,708.78
7	Earnings Per Share (Rs.10 each)								
	Basic	2.92	2.47	2.81	9.90	4.88	4.93	4.35	18.20
	Diluted	2.92	2.47	2.81	9.90	4.88	4.93	4.35	18.20

NOTES :-

1) The above Financial Results have been reviewed by the Audit Committee and approved by the Board of Directors at their meeting held on August 10, 2026.
2) The above is an extract of the detailed format of financial results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI(Listing Obligations and Disclosure Requirements) Regulations 2015. The full format of the Financial Results is available on the website of BSE at www.bseindia.com, NSE at www.nseindia.com and on the Company's website at www.yatharthhospitals.com/investors.
3) The above results of the Company have been reviewed by the Statutory Auditors and they have issued limited review report on the same.
4) Previous figures have been regrouped/ rearranged / reclassified, wherever necessary.

Scan the QR Code to view the complete financials

For and on behalf of
Yatharth Hospital & Trauma Care Services Ltd.
Sd/-
Dr. Ajay Kumar Tyagi
Chairman and Whole-time Director
DIN:01792886

Place : Noida
Date: 10.08.2026

SUMEDHA FISCAL SERVICES LIMITED

CIN: L70101WB1989PLC047465
Regd.& Corp. Office: 6A, Geetanjali, 8B Middleton Street, Kolkata - 700 071
Tel: (033) 2229 8936 / 6758; **Email:** investors@sumedhafiscal.com
Website: www.sumedhafiscal.com

SUMEDHA
adding values to value

Extract of Statement of Standalone and Consolidated Unaudited Financial Results for the 1st Quarter ended 30.06.2026

(Rs. in Lakh)

Sl. No.	Particulars	STANDALONE				CONSOLIDATED			
		Quarter ended			Year Ended	Quarter ended			Year Ended
		30.06.2026	31.03.2026	30.06.2025	31.03.2026	30.06.2026	31.03.2026	30.06.2025	31.03.2026
		Unaudited	Audited	Unaudited	Audited	Unaudited	Audited	Unaudited	Audited
1.	Total Income from Operation (net)	2223.99	2867.63	1964.14	10943.18	2231.62	2873.03	1970.47	10966.51
2.	Net Profit/(Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	414.47	(278.10)	315.05	248.34	421.74	(294.68)	320.54	249.38
3.	Net Profit/(Loss) for the period before Tax (after Exceptional and/or Extraordinary items)	425.49	(278.10)	376.14	309.56	432.38	(293.04)	381.72	310.60
4.	Net Profit/(Loss) for the period (after Tax, Exceptional and/or Extraordinary items)	323.83	(211.11)	284.67	237.62	330.77	(230.35)	291.34	242.11
5.	Total Comprehensive Income for the period [comprising Profit/(Loss) for the period (after Tax) and other comprehensive Income (after Tax)]	322.68	(207.23)	286.35	242.19	329.62	(325.73)	293.02	246.67
6.	Equity Share Capital	798.44	798.44	798.44	798.44	798.44	798.44	798.44	798.44
7.	Reserves (excluding Revaluation Reserves as per Ind - AS.)	–	–	–	5273.84	–	–	–	5717.63
8.	Earnings per share of Rs.10/- each (for continuing operations)								
	(a) Basic (Rs.) - not annualised	4.06	(2.64)	3.57	2.98	4.14	(2.89)	3.65	3.03
	(b) Diluted (Rs.) - not annualised	4.06	(2.64)	3.57	2.98	4.14	(2.89)	3.65	3.03

Notes:

1. The above results have been reviewed by the Audit Committee and approved by the Board of Directors of the Company, at their Meetings held on 09th August, 2026.
2. The Company has adopted NBFC Indian Accounting Standards (IND - AS) as per schedule III Div. III notified by the Ministry of Corporate Affairs. Accordingly the Financial Results (Standalone/Consolidated) for the Quarter ended on 30th June, 2026 are in compliance with NBFC Format and other accounting principles generally accepted in India and the results for comparative year ended on 31st March, 2026, are also compliant with IND - AS NBFC format.
3. Previous period figures have been regrouped/ rearranged wherever found necessary to compare with the current period.
4. The above is an extract of the detailed format of Financial Results filed with Stock Exchanges under Regulation 33 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarter ended June 30, 2026, are available on the web portal of BSE along with the website of the Company (URL : **https://www.sumedhafiscal.com/financial-results/**). The same can be accessed by scanning the QR Code provided below -

For and on behalf of the Board of Directors
Bhawani Shankar Rathi
Whole-Time Director
DIN : 00028499

Place : Kolkata
Date : 9th August, 2026

T.V. TODAY NETWORK LIMITED

Regd. Office: F-26, First Floor, Connaught Circus, New Delhi,Delhi - 110001 India,
CIN : L92200DL1999PLC103001 Website: www.aajtak.in,
E-mail: investors@aajtak.com
Telephone : 0120-4908600 Fax: 0120-4325028

NOTICE OF 27th ANNUAL GENERAL MEETING AND REMOTE E-VOTING INFORMATION

Notice is hereby given that the 27th Annual General Meeting ("AGM") of the members of T.V. Today Network Limited ("the Company") will be held on Thursday, September 17, 2026 at 03:30 p.m. through video conference (VC) / other audio- visual means (OAVM), to transact the business as set out in the Notice of AGM in compliance with the applicable provisions of the Companies Act, 2013 ("Act") and the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 ("Listing Regulations") read with relevant MCA and SEBI Circulars, without the physical presence of the Members at a common venue.

In compliance with the relevant MCA and SEBI Circulars, electronic copies of the Notice of AGM and Integrated Annual Report for the Financial Year ended on March 31, 2026 have been sent on August 10, 2026 to all the members, as on July 24, 2026, whose email IDs are registered with the Company/RTA/Depository participant(s). Please note that the requirement of sending physical copy of the Notice of the AGM and Integrated Annual Report to the Members have been dispensed with vide MCA and SEBI Circulars. The Notice and Integrated Annual Report will also be available on the website of the Company https://aajtak.in/investor, on the website(s) of the stock exchanges i.e. BSE Limited and National Stock Exchange of India Ltd. at www.bseindia.com and www.nseindia.com respectively, where th e Company's shares are listed and on the website of NSDL at https://www.evoting.nsdl.com and also at the website of our RTA at https://www.mcsregistrars.com.

Members, whose e-mail addresses are not registered with the Company/their respective Depository Participants, are requested to register/ update their e-mail addresses. Members holding shares in physical form shall register/update the details in prescribed Form ISR-1 and other relevant Form(s) with the RTA of the Company, MCS Share Transfer Agent Limited, at helpdesk@mcsregistrars.com. Members holding shares in demat form can update their e-mail address with their Depository Participants.

The members holding shares either in physical form or in dematerialized form, as on the cut-off date i.e. September 10, 2026, may cast their vote electronically on the Ordinary and Special Business(s) as set out in the Notice of AGM through electronic voting systems of NSDL.

The notice of the AGM contains the instructions regarding the manner in which the shareholders can cast their vote through remote e-voting or by e-voting at the time of AGM and join the AGM through VC/OAVM.

All the members are informed that:

1. The Ordinary and the Special Business(s) as set out in the Notice of AGM will be transacted through voting by electronic means;
2. The remote e-voting shall commence on September 14, 2026 at 09:00 a.m. (IST);
3. The remote e-voting shall end on September 16, 2026 at 05:00 p.m. (IST);
4. The cut-off date for determining the eligibility to vote by electronic means or at the AGM is September 10, 2026 and a person who is not a Member as on the cut off date should treat this Notice for information purposes only;
5. Person, who acquires shares of the Company and become member of the Company after sending of the Notice of AGM and holding shares and eligible to vote, can follow the process for generating the login ID and password as provided in the Notice of the AGM. However, if a person is already registered wih NSDL for remote e-voting then existing User ID and password can be used for casting the votes;
6. Members may note that: a) the remote e-voting module shall be disabled by the NSDL after the aforesaid date and time for voting and once the vote on a resolution is casted by the member, the member shall not be allowed to change subsequently; b) the members who have casted their vote by remote e-voting prior to the AGM may also attend the AGM but shall not be entitled to cast their vote again; c) the facility for voting through electronic mode shall be made available at the AGM; and d) a person whose name is recorded in the register of members or in the register of beneficial owners maintained by the depositories as on the cut-off date only shall be entitled to avail the facility of remote e-voting as well as voting at the AGM.

As per SEBI Circular No.HO/38/13/11(2)2026-MIRSD-PoD/I/3750/2026 dated January 30, 2026, The Company has kept the special window open from February 05, 2026 to February 04, 2027 for re-lodgment of share transfer deeds. This applies to transfer deed lodged before April 01, 2019 that were returned or rejected due to deficiencies in the documents and missed the March 31, 2021 deadline. Members are requested to re-lodge such deeds within this period to complete the share transfer.

In case of any queries including issues and concerns related to remote e-voting and Voting at AGM, you may refer the Frequently Asked Questions (FAQs) for Shareholders and e-voting user manual for Shareholders available at the download section of www.evoting.nsdl.com or call on toll free no.: 022-48867000 and 022-24997000 or send a request at evoting@nsdl.com or contact Ms. Pallavi Mhatre, Assistant Vice-President or Mr. Amit Vishal, Deputy Vice-President, National Securities Depository Limited, 3rd Floor, Naman Chamber, Plot C-32, G-Block, Bandra Kurla Complex, Bandra East, Mumbai, Maharashtra - 400 051, at the designated email id – evoting@nsdl.com who will also address the grievances connected with the voting by electronic means.

For T.V. Today Network Limited
Sd/-
(Ashish Sabharwal)
Group Head-Secretarial & Company Secretary
Membership No. : F4991

Date : August 10, 2026
Place : Noida

అధికారుల అలసత్వం... అమల్లో జాప్యం!

- ప్రభుత్వం పచ్చజెండా ఊపినా పట్టించుకోని అధికారగణం
- కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై ముంచుకొస్తున్న గడువు
- 6,767 మంది భవితవ్యంపై తీవ్ర ఆందోళన

విశాలాంధ్ర - సచివాలయం: ఏళ్ల తరబడి అరకొర వేతనాలతోనే విధులు నిర్వహిస్తూ, ప్రభుత్వ వ్యవస్థను బలోపేతం చేయడంలో కాంట్రాక్టు ఉద్యోగులది కీలక పాత్ర . ముఖ్యంగా ఇంటర్ విద్యారంగంలో ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, ప్రభుత్వ కళాశాలల్లో చేరే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి కార్పొరేట్‌కు దీటుగా అత్యుత్తమ ఉత్తీర్ణత శాతాన్ని సాధించి పెడుతున్నారు. దశాబ్దాల తరబడి సేవలందించినా... ఉద్యోగ భద్రత లేకపోగా పదవీ విరమణ వయస్సుకు చేరువవుతున్న అనేక మంది ఆరోగ్య, ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు. ఎన్నికల వేళ హామీలు ఇవ్వడం... ఆ తర్వాత కాలయాపన చేయడంతో తమ జీవితాలు అటకెక్కిపోయాయని ఉద్యోగులు కంటతడి పెడుతున్నారు. అయితే, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలనా వ్యవస్థలో గణనీయమైన మార్పులు వచ్చాయి. కీలక శాఖల్లో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేస్తూ యువతలో నూతనోత్తేజం నింపుతోంది. ఇదే సమయంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో దశాబ్దాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించే అంశంపైనా కూటమి ప్రభుత్వం సానుకూల వైఖరితోనే స్పందించింది. క్షేత్రస్థాయిలో మాత్రం సంబంధిత శాఖల ఉన్నతాధికారుల అలసత్వం కారణంగా వేలాది మంది ఉద్యోగులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 177 ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల్లో మొత్తం 10,117 మందిని రెగ్యులరైజేషన్‌కు అర్హులుగా గతంలోనే ప్రభుత్వం గుర్తించింది. వీటిలో తొలి విడతగా 2023, డిసెంబర్‌లో ఆన్‌లైన్ పద్ధతిలో క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రారంభించి, వైద్య ఆరోగ్య, అటవీ, న్యాయ శాఖల పరిధిలోని 3,350 మంది కాంట్రాక్టు ఉద్యోగులను 2024, ఏప్రిల్‌లో శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరించారు. ఆ తర్వాత ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో మిగిలిన 6,767 మంది అర్హుల ప్రక్రియ అర్థాంతరంగా నిలిచిపోయింది. 2023, అక్టోబర్ 20న ఆమోదం పొందిన రెగ్యులరైజేషన్ చట్టం ఆధారంగా వెలువడిన జీవో 114 ప్రకారం.. చట్టంలో ఏవైనా మార్పులు, చేర్పులు, సవరణలు చేయాలంటే మూడేళ్ల కాలపరిమితి లోపే చేపట్టాల్సి ఉంటుంది. ఈ లెక్కన అక్టోబర్ 20 నాటికి ఆ మూడేళ్ల సమయం ముగియనుంది. ఈ లోగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే, త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్... కోడ్ వస్తే ఈ ప్రక్రియ మరోసారి నిలిచిపోయే ప్రమాదం ఉందని ఉద్యోగ సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన వెంటనే కాంట్రాక్టు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లను కలిసి తమ పరిస్థితిని, దశాబ్దాల నిరీక్షణను సమగ్రంగా వివరించారు. దానికి సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం జూన్ 18న అందుకు సంబంధించిన ఫైలుకు సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. దానికి అనుగుణంగా రెగ్యులరైజేషన్ కోసం మిగిలిన ప్రభుత్వ శాఖల్లో పనిచేసే అర్హులైన ఉద్యోగుల వివరాలను ఆన్‌లైన్ ద్వారా 'నిధి' పోర్టల్ నుంచి ఆర్థిక శాఖకు పంపాలని ఆర్థిక శాఖ కార్యదర్శి అదే రోజు మెమో జారీ చేస్తూ జులై 31 వరకు స్పష్టమైన గడువు విధించారు. ఆర్థిక శాఖ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, విద్యాశాఖ ఉన్నతాధికారులు పోర్టల్‌లో వివరాల నమోదు, ప్రతిపాదనల సమర్పణ ప్రక్రియను వేగవంతం చేయకపోవడమే ఈ తీవ్ర జాప్యానికి కారణమని కాంట్రాక్టు ఉద్యోగులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. కేవలం 6,767 మంది ఉద్యోగుల సాంకేతిక సమస్యగా కాకుండా, వారిపైనే ఆధారపడి జీవిస్తున్న 6,767 కుటుంబాల జీవన భద్రత, భవిష్యత్తు సమస్యగా పరిగణించాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే, చట్టబద్ధమైన గడువు ముగిసిపోకముందే ప్రభుత్వం ప్రత్యేకంగా దీనిపై చర్చించి, తుది ఆమోదముద్ర వేయాలని వేలాది కుటుంబాలు వేడుకుంటున్నాయి.

అమిత్‌షాకు 'అమరావతి విజన్' పుస్తకం

అందజేసిన తెలుగుదేశం పార్టీ ఎంపీలు

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: హోంశాఖ మంత్రి అమిత్ షాను సోమవారం ఆయన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఎంపీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా అమిత్ షాకు ఏపీ రాజధాని 'అమరావతి' విజన్, అభివృద్ధి పురోగతి, భవిష్యత్తు ప్రాధాన్యతలను కళ్లకు కట్టేలా వివరించే ప్రత్యేక పుస్తకాన్ని అందజేశారు. కేంద్ర మంత్రిని కల్సినవారిలో లోకసభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బైరెడ్డి శబరి, బీకే పార్థసారథి, తెన్నేటి కృష్ణ ప్రసాద్, రాజ్యసభ సభ్యులు సానా సతీశ్, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన చేనేత కుటుంబానికి 'నేతన్నల సేవ' వర్తింపు

వారంలోగా ఖాతాల్లోకి రూ.25 వేలు: మంత్రి సవిత

విశాలాంధ్ర - సచివాలయం: రాష్ట్రంలోని అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి 'నేతన్నల సేవలో' పథకం కింద రూ.25,000 ఆర్థిక సహాయం అందిస్తామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. సాంకేతిక కారణాల వల్ల మొదటి విడతలో లబ్ధి పొందని వారి దరఖాస్తులను తక్షణం పరిశీలించి, వారం రోజుల్లోగా అర్హుల ఖాతాల్లో సొమ్ము జమ చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర సచివాయంలోని తన ఛాంబర్‌లో సోమవారం మీడియాతో మంత్రి మాట్లాడుతూ... చేనేత కార్మికులు గౌరవప్రదమైన జీవనం సాగించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అందులో భాగంగానే చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకురావడానికి వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మొదటి విడతలో అర్హులైన 71,536 మంది నేతన్నల ఖాతాల్లోకి రూ.25,000 చొప్పున ప్రభుత్వం నిధులు జమ చేసిందని గుర్తుచేశారు. రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 13,678 మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారని మంత్రి తెలిపారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తులు పునఃపరిశీలించి, అర్హులైన వారి ఖాతాల్లో నగదు జమ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. చేనేత, జౌళి శాఖ ఉన్నతాధికారులు, జిల్లాల ఏడీలతో మంత్రి సవిత వర్చువల్‌గా సమీక్షా సమావేశం నిర్వహించారు. చేనేత శాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విజయవాడ-దువ్వాడ సెక్షన్‌లో అత్యాధునిక సిగ్నలింగ్

ఆధునీకరణ సంతరించుకున్న గొల్లిపాడు రైల్వే స్టేషన్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): దక్షిణ తీర రైల్వే విజయవాడ డివిజన్, విజయవాడ-దువ్వాడ సెక్షన్‌లోని గొల్లిపాడు స్టేషన్... ఆధునీకరణలో ఓ మైలురాయిని అధిగమించింది. దశాబ్దాల కాలం నాటి మాన్యువల్ సిగ్నలింగ్ ప్యానెల్ స్థానంలో అత్యాధునిక ఎలక్ట్రా నిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థను,అదనపు లూప్ లైన్‌ను విజయ వంతంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. దీంతో సామర్లకోట-దువ్వాడ సెక్షన్‌లో రైళ్ల రాకపోకల సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది. గతంలో యార్డ్ పరిమితుల కారణంగా డౌన్ లైన్‌పై ఉన్న 80 కిలోమీటర్ల వేగ పరిమితి ఆంక్షలను తొలగించారు. దీనివల్ల రైళ్లు మరింత వేగంగా ప్రయాణించే అవకాశం కలిగింది. గొల్లిపాడు స్టేషన్‌లో 'మేధా ఎమ్‌ఈ634' అనే అత్యాధునిక ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. దక్షిణ తీర రైల్వేలో ఇటువంటి వ్యవస్థను ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి. ఇది కంప్యూటర్ ఆధారితమైంది. భద్రతను మెరుగువరుస్తుంది. స్టేషన్‌లో కొత్తగా 955 మీటర్ల లూప్ లైన్‌ను నిర్మించారు. పాత లూప్ లైన్‌ను 340 మీటర్ల మేర పొడిగించి, మొత్తం 1026 మీటర్లకు పెంచారు. భద్రత కోసం డిజిటల్ యాక్సిల్ కౌంటర్లు ,లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద ఆటోమేటిక్ ఎలక్ట్రికల్ లిఫ్టింగ్ బారియర్‌లను ఏర్పాటు చేశారు. దీనివల్ల రోడ్డు ట్రాఫిక్ కోసం గేట్లను వేగంగా నిర్వహించే వీలుంటుంది. విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనాకియా మాట్లాడుతూ... ఈ మౌలిక సదుపాయాల కల్పన విజయవాడ-దువ్వాడ సెక్షన్‌లో సురక్షితమైన ,సమర్థవంతమైన రైళ్ల నిర్వహణకు దోహదపడుతుందని తెలిపారు.

పథకం ప్రకారమే ఇంతియాజ్ హత్య: టీజీ భరత్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: పథకం ప్రకారమే టీడీపీ కార్యకర్త ఇంతియాజ్‌ను వైసీపీ కార్యకర్తలు హత్య చేశారని, గొడ్డలి పార్టీ అరాచకాలు ఆపకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని, కర్నూలులో వైసీపీ అరాచకాలు సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకు వెళతామని మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. నగరంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 ఎన్నికల్లో ఇంతియాజ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ఇంతియాజ్‌ను వైసీపీ నేతలు భయాందోళనకు గురిచేసి నామినేషన్ ఉపసంహరించుకోవాలని బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పినా వైసీపీకి జ్ఞానోదయం కలగలేదని, 2029లో సింగిల్ డిజిట్‌కు పరిమితం కావడం ఖాయమన్నారు. అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలపై మాట్లాడితే ప్రజలు హర్షిస్తారని, రౌడీయిజం చేస్తే ఎవరూ అంగీకరించరన్నారు. కర్నూలు ప్రజలు అబివృద్ధిని కోరుకుంటారు కానీ, ఇలాంటి రౌడీయిజాన్ని సహించరన్నారు. ఏ-1 నిందితుడు హంద్రీ కాలువను ఆక్రమించుకుని దందాలు చేస్తుంటే దానిపై పిర్యాదు చేశాడని టీడీపీ నాయకుడు ఇంతియాజ్‌ను హత్య చేశారని ఆరోపించారు. హత్యకు ముందుగానే పథకరచన చేసిన నిందితుడు...వారం రోజులు ముందుగానే మృతుడు ఇంతియాజ్ ఫోటోను ఫేస్ బుక్‌లో పెట్టి రిప్ అంటూ పోస్టు చేశారని తెలిపారు.

ఉపాధ్యాయులకు బోధనేతర భారం తప్పించాలి

ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు మల్లు రఘునాథ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల పేరుతో నిరంతరం ఒత్తిడికి గురిచేయడం సరికాదని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు మల్లు రఘునాథ రెడ్డి అన్నారు. జిల్లా శాఖ అధ్యక్షులు వై.అప్పారావు అధ్యక్షతన అమర్ భవన్ వద్ద ఎస్టీయూ ఉత్తరాంధ్ర ముఖ్య నాయకుల సమావేశం సోమవారం జరిగింది. ముఖ్య అతిథులుగా రఘునాథరెడ్డి, ఏఐఎస్టీఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి జోసఫ్ సుధీర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో బోధనకు సంబంధించిన బాధ్యతలతో పాటు అనేక రకాల బోధనేతర పనులను ఉపాధ్యాయులపై ప్రభుత్వం మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లలో లీప్ యాప్ డౌన్‌లోడ్ చేయించడం 100 శాతం పూర్తి చేయాలని ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకురావడం ఆచరణ సాధ్యం కాదని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి వద్ద స్మార్ట్‌ఫోన్ ఉండకపోవడం, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన లేకపోవడం, ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులో లేకపోవడం వంటి అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రుల వ్యక్తిగత మొబైల్ ఫోన్లలో యాప్ డౌన్‌లోడ్ చేయించడం కూడా ఉపాధ్యాయుల విధిగా మార్చి... లక్ష్యం పూర్తి కాకపోతే ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం ద్వారా విద్యా వ్యవస్థలో అనవసరమైన ఒత్తిడిని పెంచుతున్నారని విమర్శించారు. ఉపాధ్యాయుడి ప్రధాన విధి విద్యార్థులకు బోధించడం, వారి విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం అని స్పష్టం చేశారు. పాఠశాల సమయాన్ని యాప్‌లు, డేటా ఎంట్రీలు, వివిధ ఆన్ లైన్ ప్రక్రియలు, సర్వేలు, ఇతర బోధనేతర కార్యక్రమాలకు కేటాయిస్తే తరగతి గదిలో బోధనకు సమయం ఎలా దొరుకుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం డిజిటల్ విధానాలను అమలు చేయడాన్ని ఉపాధ్యాయులు వ్యతిరేకించడం లేదని, అయితే వాటి అమలుకు అవసరమైన సాంకేతిక సిబ్బంది, ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే లీప్ యాప్ డౌన్‌లోడ్ లక్ష్యాల విషయంలో ఉపాధ్యాయులపై ఒత్తిడి, షోకాజ్ నోటీసుల విధానాన్ని నిలిపివేయాలని, తల్లిదండ్రుల సహకారంతో స్వచ్ఛందంగా డిజిటల్ సేవలను వినియోగించే విధానాన్ని రూపొందించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్యామ్, ఆర్థిక కార్యదర్శి ఎస్.ఎస్.దొర, రాష్ట్ర నాయకులు వి.గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ని అప్పల నాయుడు, ఉత్తరాంధ్ర జిల్లాల ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీ జేఏసీ ఉద్యమానికి కార్మిక సంఘాల మద్దతు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఆర్టీసీ ఉద్యోగ సంఘాల జేఏసీ చేపడుతున్న పోరాటానికి వివిధ ఉద్యోగ, కార్మిక సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ మేరకు సోమవారం రాష్ట్ర స్థాయి నాయకులను జేఏసీ ప్రతినిధులు నేరుగా కలసి మద్దతు కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సాయిచరణ్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నల రాజశేఖర్, ఆర్టీసీ ఆఫీసర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వై. శ్రీనివాసరావు, ఆర్టీసీ సూపర్‌వైజర్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వర్లను జేఏసీ నాయకులు కలిసి ఉద్యమానికి సహకరించాలని కోరారు. సంస్థలోని మిగిలిన సంఘాలు, అసోసియేషన్లకు కూడా మద్దతు లేఖలు పంపుతున్నట్లు జేఏసీ కన్వీనర్లు పలిశెట్టి దామోదరరావు, వై.శ్రీనివాసరావు వెల్లడించారు. ఉద్యోగుల సమస్యలు, పెండింగ్ బకాయిలు తదితర అంశాలను నేతల దృష్టికి జేఏసీ తీసుకెళ్లింది. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయా సంఘాల నాయకులు, ఆర్టీసీ సిబ్బంది సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ...ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రితో పాటు మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్టీసీ ఉద్యోగుల హక్కుల సాధనలో భాగంగా ఈ నెల 17, 18 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా 129 డిపోలు, 4 వర్క్‌షాప్‌ల వద్ద సామూహిక నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు జేఏసీ నేతలు ప్రకటించారు. 28న అన్ని జిల్లా కేంద్రాలలోని డీపీటీవో కార్యాలయాల ఎదుట మహా ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాలన్నీ పెద్దఎత్తున మద్దతు తెలపాలని ఏపీపీటీడీ జేఏసీ కో-కన్వీనర్లు పీవీ రమణారెడ్డి, జీవీ నరసయ్య, ఎస్వీ శేషగిరిరావు, వై. శ్రీనివాసరావు, సిహెచ్. సుందరయ్య, ఎస్కే జిలానీతో పాటు నాయకులు శ్రీనివాసరాజు, టీవీ భవాని తదితరులు కోరారు.

గృహ నిర్మాణశాఖ కార్యదర్శి హెప్సీబా బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-సచివాలయం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణశాఖ నూతన కార్యదర్శిగా కొర్లపాటి హెప్సీబా సోమవారం రాష్ట్ర సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న పేదల ఇళ్ల పురోగతి, లబ్ధిదారులకు అందుతున్న వసతులు, నిధుల విడుదలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గృహనిర్మాణ ప్రాజెక్టులలో నాణ్యతకు పెద్దపీట వేయాలని, నిర్ణీత వ్యవధిలోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. బాధ్యతలు స్వీకరించిన కొర్లపాటి హెప్సీబాకు పలువురు అధికారులు, సచివాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మెడికల్ కాంట్రాక్టు కార్మికుల శ్రమ దోపిడీ

కాంట్రాక్టు వ్యవస్థను తక్షణం రద్దు చేయాలి

పూదోట ప్రకాష్ రావు డిమాండ్



విశాలాంధ్ర బ్యూరో-నంద్యాల: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను తీవ్ర శ్రమ దోపిడీకి గురిచేస్తున్న కాంట్రాక్టు వ్యవస్థను తక్షణమే రద్దు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాష్ రావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుశీలమ్మ అధ్యక్షతన మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి సమావేశం జరిగింది. ముఖ్య అతిథులు ప్రకాష్ రావు, సుంకయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో శానిటేషన్, సెక్యూరిటీ, టెక్నికల్, ల్యాబ్ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులకు ప్రతి నెలా వేతనాలు సరిగా చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అతి తక్కువ వేతనాలతో, కనీస సెలవులు కూడా ఇవ్వకుండా పనిభారం పెంచి బానిసల్లా వాడుకుంటున్నారని మండిపడ్డారు. హక్కుల గురించి మాట్లాడితే పనిలో నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని, ఆబ్సెంట్లు వేసి జీతాల్లో కోతలు విధిస్తున్నారని ధ్వజమెత్తారు. వేతనాల పెంపు కోసం ధర్నాలు, ఆందోళనలు చేయకూడదని ఆంక్షలు విధిస్తూ కార్మిక, ప్రజాస్వామ్య హక్కులను నియంతృత్వ ధోరణితో అణచివేస్తున్నారని తెలిపారు. నంద్యాల జిల్లాలో కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ భాస్కర నాయుడు, నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రి మేనేజర్ తరుణ్, సూపర్ వైజర్‌లు కలిసి 50 ఏళ్లు నిండిన పాత కార్మికులందరినీ తొలగించి, వారి స్థానంలో ఇష్టారీతిన కొత్తవారిని నియమించుకుంటూ లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. శానిటేషన్ విభాగంలో పని చేసే మహిళా కార్మికులపై తీవ్ర పెత్తనం చేస్తూ, యూనియన్ సమావేశాలకు హాజరైతే ఉద్యోగాల నుంచి తీసివేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. కార్మికుల కడుపు కొడుతున్న కాంట్రాక్టర్, మేనేజర్ తరుణ్, సంబంధిత సూపర్ వైజర్‌లపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, రాష్ట్ర, జిల్లా స్థాయి వైద్యాధికారులు తక్షణమే స్పందించి కాంట్రాక్టర్ల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ధనుంజయ, జిల్లా నాయకులు తులసమ్మ, స్వరూప రాణి, ప్రభావతి, డోన్ ప్రసాద్, డోన్, ఆత్మకూరు, పాణ్యం, నంద్యాల ప్రాంతాల ప్రతినిధులు, సెక్యూరిటీ విభాగం నాయకులు వేణుగోపాల్ రెడ్డి, బాలయ్య, నాగన్నతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

డీఎస్సీ-2025 స్కామ్ వాస్తవం

అక్రమాలన్నీ బద్ధలు కొడతాం: సజ్జల

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: డీఎస్సీ-2025లో బయట పడుతున్న అంతులేని అక్రమాలు, ప్రశ్న పత్రాల లీకేజీ, మెరిట్ జాబితాల మార్పులు, స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అక్రమాలపై వైసీపీ సంధిస్తున్న నిర్దిష్టమైన ప్రశ్నల్లో ఒక్కదానికీ సమాధానం చెప్పలేని వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం... ఇప్పుడు అసలు ఏమీ జరగలేదని, అంతా పారదర్శకంగా జరిగిందని ప్రజలను నమ్మించే విఫల ప్రయత్నం చేస్తోందని వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. డీఎస్సీ-2025 అక్రమాలపై తమ పార్టీ ప్రశ్నించడానికి ముందే బాధిత అభ్యర్థులే బయటకు వచ్చి తమకు జరిగిన అన్యాయంపై కోర్టులను ఆశ్రయించారని ఆయన గుర్తు చేశారు. ఆ తర్వాత జగన్ ప్రతి ఒక్క విషయాన్ని పక్కా ఆధారాలతో ప్రశ్నించిన తర్వాత విషయం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. రెండున్నర నెలలుగా వైసీపీ నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాలకు విద్యార్థులు, నిరుద్యోగ యువత, ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందనే డీఎస్సీలో అక్రమాలకు నిదర్శనమని స్పష్టం చేశారు. డీఎస్సీ-2025 అక్రమాలను కప్పి పుచ్చడం సాధ్యం కాదని, మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని, డీఎస్సీ మొత్తం వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు జరగాలన్నారు.

రాజేశ్వరరావుకు కన్నీటి వీడ్కోలు

ప్రముఖుల నివాళి

విశాలాంధ్ర-హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ మాజీ మేనేజర్ పి.రాజేశ్వరరావుకు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆదివారం హైదరాబాద్‌లోని తన స్వగృహంలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలు సోమవారం నాగోల్-బండ్లగూడ, పతుల్లాగూడలోని శ్మశానవాటికలో నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు, ప్రచురణకర్తలు, రచయితలు, సాహితీవేత్తలు, విశాలాంధ్ర, నవచేతన సంస్థల ఉద్యోగులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో రాజేశ్వరరావు స్వగృహానికి చేరుకుని ఘన నివాళు లర్పించారు. ఆయన మరణం తెలుగు ప్రచురణ రంగానికి, తెలుగు సాహిత్య రంగానికి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ కుటుంబం నుంచి వచ్చిన పి.రాజేశ్వరరావు సుదీర్ఘకాలం విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్‌లో మేనేజర్‌గా సేవలందించి పదవీ విరమణ చేశారు. విశాలాంధ్ర సంస్థ అభివృద్ధికి, తెలుగు పుస్తక ప్రచురణ రంగానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయనకు తుది వీడ్కోలు పలికేందుకు నవచేతన విజ్ఞాన సమితి నుంచి మధుకర్, మోహన్‌రెడ్డి, రత్నాకర్, నవచేతన పబ్లిషింగ్ హౌస్ నుంచి పి.నారాయణరెడ్డి, విశాలాంధ్ర ఉద్యోగి వి.ప్రకాశ్, పార్టీ నాయకులు ప్రేమపావని, నారాయణరావు, ప్రముఖ రచయిత, హైదరాబాద్ బుక్ ఫెయిర్ మాజీ అధ్యక్షులు జూలూరి గౌరీశంకర్, కోయ చంద్రమోహన్, తెలంగాణ అరసం నుంచి బొమ్మగాని నాగభూషణం, జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, నవోదయ బుక్ హౌస్ నుంచి కోటేశ్వరరావు, ప్రజాశక్తి మాజీ మేనేజర్ శ్రీనివాసరావు, విశాలాంధ్ర మాజీ ఉద్యోగులు ఎస్.రాజా, సంజీవరావు, భాస్కరరావు, నవచేతన ఉద్యోగులు, కాలనీవాసులు, బంధుమిత్రులు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొని రాజేశ్వరరావుకు తుది వీడ్కోలు పలికారు.

డీఎస్సీ అక్రమాలపై వైసీపీ నిరసనలు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి : డీఎస్సీ-2025 నియామకాల్లో అవకతవకలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని కోరుతూ వైసీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన ర్యాలీలు అనేక జిల్లాల్లో కొనసాగాయి. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిరసనలు చేపట్టారు. ర్యాలీలను అడ్డుకునేందుకు పోలీసులు భారీగా మోహరించడం, బారికేడ్లు ఏర్పాటు చేయడం, నోటీసులు ఇవ్వడం, హౌస్ అరెస్టులు చేయడం, అరెస్టులు చేయడం వంటి చర్యలు చేపట్టినా పార్టీ శ్రేణులు నిరసనలకు తరలివచ్చాయి. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ, లోకేశ్ రాజీనామా ప్రధాన డిమాండ్లుగా నిరసనలు కొనసాగాయి. కడపలో వైసీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన డీఎస్సీ నిరసన ర్యాలీలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు. ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు భారీగా మోహరించినా పార్టీ శ్రేణులు ముందుకు సాగాయి. జమ్మలమడుగులో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి అధ్వర్యంలో ర్యాలీకి సిద్ధమైన నాయకులు, కార్యకర్తలను అడ్డుకునేందుకు పోలీసులు బారికేడ్‌లు ఏర్పాటు చేశారు.